# మట్టి గోడలు

రచన :
శ్రీ రామేశమ్.

"ఆ ప్రవర్తనేమీ బాగుండలేదు సుశీలా..." చేతుల్లో పుస్తకాలతో అప్పుడే ఇంటిలో అడుగుపెట్టిన సుశీలని తల్లిగా మందగించింది జానకమ్మ.

"ఏమిటమ్మా నువ్వనేది?" పుస్తకాల్ని అలమారలో పెడుతూ అడిగింది సుశీల.

"...ఇంత చీకటిపడ్డాక అతనలా నిన్ను ఇంటిదగ్గర దింపటం నలుగురూ చూస్తే ఏమనుకుంటారు?"

"అంటే ప్రకాష్‌గురించేనా నువ్వనేది? చాలా మంచివాడమ్మా" "అందరూ మంచివాళ్ళనుకోవడం మంచిది కాదు సుశీలా, ఎంత చదువుకున్న గాని పైగా కొన్ని విషయాల్లో...చాలా జాగ్రత్తగా వుండాలి. రేపేదైనా జరిగితే..." ఆ పైన చెప్పలేకపోయింది జానకమ్మ.

"నువ్వలాంటి భయాలేవీ పెట్టుకోకమ్మా, అతను నన్ను పెళ్ళిచేసుకోవడానికి ఒప్పుకున్నాడు" ఏదో విజయం సాధించినట్లు చెప్పింది సుశీల. "వాళ్ళు డబ్బున్నవాళ్ళు సుశీలా, ఎన్నిటికైనా ఒప్పుకున్నట్లు నటిస్తారు. అవన్నీ నమ్మితే..." భయంకోపంగా మారి బయటకు వచ్చినట్లుగావుంది జానకమ్మ మాటల్లో.

"ప్రకాష్ అలాంటివాడు కాదమ్మ, నిన్న వాళ్ళ నాన్న గారుగూడా మా పెళ్ళికి 'సరే' అన్నారు. ఈ సంవత్సరం ఆఖరి పరీక్షలు కావటంతోటే...సరే, ఇంకా నీకు నమ్మకం లేకపోతే రేపు నువ్వే వెళ్ళి ఆయనతో మాట్లాడు..." చెప్పి బాత్‌రూంవైపు వెళ్ళింది సుశీల.

ఏమనాలో తెలియక కూతురివైపుచూస్తూ నిలబడి పోయింది జానకమ్మ.

మర్నాడు సాయంత్రం సుశీలతోబాటు ప్రకాష్ కూడా ఇంటిలో అడుగుపెట్టడంతో జానకమ్మకు అనుకోకుండా ఆశ్చర్యం కలిగింది. "సుశీలని నేను పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించుకున్నాను" కుర్చీలో కూర్చుని చెప్పాడు ప్రకాష్, "అందుకు మా నాన్నగారు సమ్మతించారు. మీరుకూడా అంగీకరిస్తే ఇంకో రెండు నెలల్లో నా పరీక్షలు పూర్తికాగానే ముహూర్తాలు పెట్టిస్తానన్నారు" జానకమ్మ తన చెవుల్ని తానే నమ్మలేకపోయింది.

ఆరాత్రి సుశీల ఏవో బంగారు కలలు కని నిద్ర పోయినా, జానకమ్మ కంటికసలు నిద్రేపట్టలేదు. కనీసం సుశీలైనా తిండికి అగచాట్లు పడే కొంపలో కాకుండా గొప్పింటి కోడలు కావాలని జీవితంలో తను ఆశించిన ఆఖరి కోరిక నెరవేరబోతోంది, తన ఎన్నో కష్టాలకి ఫలితం పొందబోతోంది. జానకమ్మకు పీడకలలా గడచిన తన జీవితం సినిమా రీలులా తిరుగుతూ కనిపించ సాగింది...

* * *

అప్పుడు తనకు పదహారేళ్ళుంటాయి. తన తండ్రి ఒక పల్లెటూరిలో ఎలిమెంటరీ స్కూలు మాస్టరు. అప్పు చెయ్యకుండా ఏనెలా గడిచేది కాదు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టటంకన్నా అడవిలోనైనా పుట్టటం ఎంతో మంచిదనిపించేది తనకి. పొద్దున లేచింది మొదలు ప్రతిక్షణం సమస్యలతోనే గడుస్తూవుండేది. తను అయిదవ క్లాసు పాసవగానే ఇక చదివించలేక స్కూలు మాన్పించేశాడు తండ్రి. అందుకని కొంతకాలంనుంచి ఇంటి సమస్యలు చాలామటుకూ తనకు తెలుస్తూవుండేవి. ఈ సమస్యలన్నిటికీ మూలకారణం, ఈరోజుల్లో అతి ముఖ్యమైన ఆస్తులు, స్తోమతులు, తమకు లేకపోవడం.

తనకి పద్దెనిమిదో ఏడు వచ్చేసరికి అతికష్టంమీద తన పెళ్ళి జరిపించాననిపించి గుండెలమీదనుంచి ఒక కుంపటిని దించుకున్నాడు తండ్రి. పెళ్ళికావటంతో పల్లెటూరు వదిలి బస్తీలో అడుగుపెట్టింది తను ఒక ఇల్లాలిగా.

పెద్దై బస్తీలో కాపురం పెట్టిందన్నమాటేగాని జీవితంలో తనూహించిన మార్పేమీ కనపడలేదు. ఆ ఊహాలన్ని మండు వేసవిలో ఎండమావులలనిపించాయి. తను ప్రాణంకన్నా ఎక్కువగా ప్రేమించే భర్త ఒక బట్టల దుకాణంలో పద్దులువ్రాసే గుమాస్తా. ఆయన హృదయంలో మంచికితప్ప చెడుకు ఎక్కడా స్థానం లేదు. కాని ఆ మంచికి ఇంకా గుర్తింపు రాలేదని ఎప్పుడూ బాధపడుతుండేవారు. తన భర్త జీతం

కష్టంలో తెచ్చి ఇచ్చే డబ్బుతో ఎలా గడపాలో అర్థంకాక అప్పుడు కొన్ని గంటలు ఆలోచిస్తూ గడుపుతుండేది తను.

ఇలా మూడు సంవత్సరాలు గడిచాయో లేదో తను ఇద్దరు పిల్లలకి తల్లి అయింది. ఇద్దరూ ఆడ పిల్లలే. రెండోది సుశీల, ఈ మూడు సంవత్సరాల్లోనూ మూడు రోజులుకూడా తృప్తిగా గడపలేకపోయింది. నిర్ధన నిప్పుకణికల్ని రగులుస్తూ ప్రతిక్షణం తన గుండెల్ని మండిస్తూవుండేది. కానీ ఏం చెయ్యగలదు?

సుశీల పుట్టిన కొద్ది నెలల్లోనే తన అదృష్టం కొత్త మార్పుల్ని తీసుకొచ్చింది. తన భర్త పనిచేస్తున్న దుకాణం యజమాని హఠాత్తుగా మరణించాడు. దాంతో దుకాణం మూతబడి భర్త ఉద్యోగంపోయింది. కొద్దిరోజుల అతిప్రయత్నమీద ఇంకొక దుకాణంలో ఆయనకి ఉద్యోగం దొరికింది. ఈ దుకాణం యజమాని ధర్మయ్య, నిజంగా ధర్మరాజని ఆ చుట్టుపక్కల పేరు పొందాడు. పక్కన పల్లెటూళ్ళలో ఆయనవి నాలుగయిదు దుకాణాలున్నాయికూడా.

తన భర్త జీతంగూడా ఇదివరకటికన్నా బాగా వస్తుండేది. అప్పుడప్పుడూ బయటవూళ్ళల్లోని దుకాణాలకి ఏదో పనిమీద పంపుతుండేవాడు ధర్మయ్య. అప్పుడు ఏదో పేరిట ఇంకో నాలుగు రూపాయలు ఎక్కువగా ముడుతుండేది. ఆరోజుల్లో తను ఒంటరిగా వుంటుందని, ధర్మయ్య తనంతట తనుగావచ్చి కనుక్కుపోతుండేవాడు.

ఆరోజు...

రాత్రి సుమారు తొమ్మిది దాటుతున్నా రోజూ ఆరు ఆరున్నరకల్లా ఇంటికివచ్చే భర్త ఇంకా ఇంటికిరాలేదు. ఎదురుచూస్తూ కూర్చున్న తనకి భయం ఎక్కువయింది. పక్క ఊరికి ఏదన్నా పని మీద వెడితే చెప్పివెళ్ళేవాడు. పిల్లల్ని పక్కవాళ్ళింటిలో వదిలి, రిక్షాలో ధర్మయ్యగారింటికి బయల్దేరింది తను.

ధర్మయ్య ఇంటి కాంపౌండులో అడుగుపెట్టింది. గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. వరాండాలోకి వెళ్ళి తలుపుతట్టింది. ఏ సమాధానమూ రాలేదు. అయిదు నిముషాలు తలుపుతట్టగా ఎవరో తలుపుతీసిన శబ్దం వినిపించింది. తలుపుతీసి ఎదురుగా నిల్చున్న ఏభై ఏళ్ళ ధర్మయ్య తనని చూడగానే ఆహ్వానించేలా, "ఏమిటమ్మా ఇలా వచ్చావు, రా, లోపలికి రా..." అంటూ ఆహ్వానించాడు. కూర్చోమని సోఫా చూపించాడు. "ఆయన ఇంకా రాలేదు, ఎక్కడికన్నా..." అని మాత్రం అడగకలిగింది తను.

"అదా... రామాన్ని అర్జంటు పనిమీద పక్క ఊరికి పంపానమ్మా, రేపు పొద్దునకల్లా వచ్చేస్తాడు... కూర్చో... నేను ఇప్పుడు మీ ఇంటికే బయల్దేరు

ఆంధ్ర ప్రదేశంలో మా ఏజెంట్లు :—
1. కొప్పరవారి శోభనాచలం అండ్ సన్స్, "ఆంధ్రా హొసియరి కింగ్" 67, వస్త్రలత — విజయవాడ — (ఏ.పి.)
2. శ్రీ పి. వెంటయ్య, నెం. 75, మదీనా బజార్, హైదరాబాదు (ఏ.పి.)
3. శ్రీ గ్రంధి చెంచయ్య అండ్ కంపెని, చిరాల . 523155 (ఏ.పి.)
4. శ్రీ రామకృష్ణ హొసియరి స్టోర్స్ టొబాకో బజార్, సికింద్రాబాదు — (ఏ.పి.)




కేబిల్ : "రాంకుమిల్స్"
ఫోన్ : 20284

BUY THE BEST
Toplene
BRIEF & VEST

రామ్ కుమార్ నిట్టింగ్ మిల్స్
తిరుపూరు — 638602

కున్నాను. ఈ విషయం చెబుదామని," అంటూ ఎదురుగావున్న సోఫాలో వెనక్కి వాలాడు.

తను కూర్చోలేదు. "నే వస్తానండీ..." అంటూ గుమ్మంవైపు అడుగుతీయబోయింది తను, విషయం తెలిసింది గనుక. "కూర్చో చెబుదువుగాని." అంటూ సోఫాలోంచి లేచి "ఇదిగో ఈ డబ్బు తీసుకో అవుసరానికి వుంటుంది" లాల్చీ జేబులోంచి వంద రూపాయల నోటు తీసి ఇస్తూ రెండో చేత్తో తన చెయ్యి పట్టుకున్నాడు ధర్మయ్య.

నలుగురూ దేవుడనుకునే ధర్మయ్య అసలు రూపం అప్పుడుగానీ తెలియలేదు తనకి. తన శరీరం కంపించింది. అనుకోకుండా జరిగిన ఈ అఘాయిత్యాన్నించి తప్పించుకునేందుకు గింజుకుంది. మరింత బలంగా పట్టుకున్నాడు ధర్మయ్య. "ఈ ఇంటిలో ఎవరూ లేరులే. భయపడకు..." అంటూ తనని దగ్గరకు లాక్కోసాగాడు.

ఆక్రమించబోతున్న పిశాచాన్ని వదిలించుకునేందుకు ఆలోచించకుండానే తన చేతిని పట్టుకున్న ధర్మయ్య చేతిని బలంగా కొరికింది. బాధతో అరుస్తూ తన చేతిని వదిలాడు ధర్మయ్య, ఊహించనంత వేగంగా దగ్గరగా వేసివున్న తలుపులవైపు పరుగెత్తి, తలుపులు తీసుకుని బయటపడింది తను, ఎలా ఇంటికి చేరిందో తనకి తెలీదు. ఆ రాత్రంతా తనకి ఈ స్థితిలో ఊహించేలా చేసిన పరిస్థితులమీద ఏడుస్తూ కన్నీళ్ళు కార్చింది.

మర్నాడు సాయంత్రం ఇంటికి వచ్చిన భర్త తన ముఖంమీద వ్యాపించిన విషాదఛాయల్ని చూసి, గుచ్చి గుచ్చి అడిగి, చెప్పేదాకా వదల్లేదు, జరిగింది విని, కోపోద్రేకంలో ధర్మయ్య ఇంటివైపు పరుగెత్తాడు. తిరిగి ఇంటికి వచ్చింది భర్త కాదు, భర్త శవం, రక్తంతో తడిసి ముద్దయిన భర్త శవం.

తన జీవితనౌక నడిసముద్రంలో తలక్రిందులయ్యింది. ఒక ఒడ్డుకు చేరడానికి తను ఎన్ని అగచాట్లు పడిందో, ఎన్ని కష్టాలు సహించిందో తలచుకుంటే ఇప్పుడు గుండెలాగిపోతాయి. కాలం, పరిస్థితులు తనని ఎన్నో రకాలుగా మార్చేశాయి. మార్పులన్నింటి వెనుక దాగిన ఒక్కగానొక్క కోరిక, పిల్లలైనా కనీసం ఇలాంటి పరిస్థితులకు ఆహుతి కాకూడదు. ఒక అంతస్తు, ఆస్తి-పాస్తులు, అధికారం వున్న ఇంటిలో తన కూతుర్లిద్దరూ అడుగుపెట్టిరి.

కానీ తనూహించింది పెద్ద కూతురు సరోజ వివ

★

కాముడీ పిక్చర్స్‌వారి

"ముత్యాల పల్లకి"లో

జయారమణి.

★



యంలో పగటికలే అయింది. చిన్నతనంనుంచీ అనేక ఒడుదుడుకుల్లో తనకు సాయంగావుంటూ వచ్చిన సరోజ చదువుకోలేకపోయింది. పిల్లని చూడమంటానే! 'ఏం చదువుకుంది?' అని అడిగే ఈరోజుల్లో, సరోజను ఒక మధ్యతరగతి యువకుడికిచ్చి పెళ్ళి చెయ్యక తప్పలేదు.

★ ★ ★

ఒక శుభ ముహూర్తమున జానకమ్మ కూతురు సుశీల లక్షాధికారి రఘునాథరావుగారి కోడలయ్యింది. జానకమ్మ ఆశలు నెరవేరాయి. మనసు వికసించి సుగంధాన్ని వెదజల్లుతోంది. చూస్తూండగానే సుశీల ఆవూరువిడిచి భర్తతోకలిసి కాపురంచెయ్యడానికి వెళ్ళిపోయింది. ఒంటరిగావున్న జానకమ్మను పెద్ద కూతురు సరోజ తనదగ్గరకి వచ్చేయమంది కానీ జానకమ్మకే మనసొప్పలేదు ఓపికవున్నంతవరకూ ఒకళ్ళమీద ఆధారపడటం మంచిది కాదు.



బాబ్ అండ్ బాబ్ ఆర్ట్ పిక్చర్స్
"ఓ మనిషి తిరిగిచూడు"లో జయసుధ.

కొన్ని నెలలు గడిచిపోయాయి. సుశీల పెళ్ళిరోజున ఇంటి గోడలకు వేయించిన సున్నం రాలిపోతోంది, కానీ, కాపురానికి వెళ్ళిన సుశీల దగ్గర్నుంచి మాత్రం ఉత్తరం రాలేదు. ఈలోగా సరోజ అయిదుసార్లు వచ్చి వెళ్ళింది. ఇక వుండలేక జానకమ్మ తనే బయల్దేరింది సుశీలనిచూద్దామని.

ఇంటి బయటకువచ్చి తలుపులకు తాళంవేసే ప్రయత్నంలోవుంది జానకమ్మ అనుకోకుండా వాన తుంపరలు పడసాగాయి. జల్లు పెద్దదయింది, తాళం వేసే ప్రయత్నం మాని తలుపులుతీసి ఇంటిలోకే అడుగు పెట్టింది జానకమ్మ. వర్షం పెద్దదయింది, ఆకాశం భోరున విలపించసాగింది.

ఇంత వానలోనూ ఒక రిక్షావచ్చి ఆగింది, ఆ ఇంటి ముందు చేతిలో సూట్‌కేసుతో దిగుతూ సుశీల అస్పష్టంగా కనిపించింది జానకమ్మకి. "ఏమ్మా, కులాసాగావున్నావా?..." ఇంటిలో అడుగుపెట్టగానే సుశీలనిచూస్తూ ఆత్రంగా అడిగింది జానకమ్మ.

సమాధానంగా బయట కురిసే వర్షాన్ని ఓడించేలా సుశీల కళ్ళు కన్నీళ్ళు కార్చాయి. "ఏమిటి సుశీలా! ఏం జరిగింది?" ఆదుర్దాగా అడిగింది జానకమ్మ. "ఆయన నన్ను వదిలేశారమ్మా..." అంటూ చేతుల్లో ముఖాన్ని కప్పుకుని భోరున ఏడ్చింది సుశీల. ఆకాశం భయంకరంగా మెరిసి పెద్దగా వురిమింది.

ఆ యింటి ఒకపక్క మట్టితో కట్టిన గోడ పెద్ద మోతతో కూలింది. అవును, పునాది గట్టిగా వెయ్యకుండా, మట్టిగోడలపైన అంతస్తులు కడితే కూలవా మరి?

★

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ బాధ్యులుకాదు. —సంపాదకుడు.